

# బాధితుడికి త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తా

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**శెనార్తి మీడియా, ఉట్నూర్ :** మండలంలోని దంతనపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన విద్యుదాఘాతంలో పశువుల కొట్టంతో పాటు పిండి గిర్నీ అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంఘటనా స్థలానికి చేరుకొని, బాధితుడు ఎనగుర్తి గౌరీ శంకర్‌ను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అందే సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తానన్నారు. తనవంతుగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి తరం ఆదివాసి ఉద్యమ నేత సిడం శంభు పటేల్



**శెనార్తి మీడియా, ఉట్నూర్:** తొలి తరం ఆదివాసి ఉద్యమ నేత, ఆఖరి క్షణం వరకు ఆదివాసుల హక్కులకై పోరాడిన యోధుడు స్వర్గీయ సిడం శంభు పటేల్ అని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. ఉట్నూర్ మండలం మత్తడిగూడా లో సిడం శంభు పటేల్ 7వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి తో కలిసి ఆమె పాల్గొన్నారు. సమాధి వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆదివాసి హక్కులే జీవితంగా భావించిన హక్కుల యోధుడు సిడం శంభు పటేల్ అని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్ రావు, తుడుం దెబ్బ నాయకుడు పుర్క బాపూరావు, మాజీ సర్పంచులు బొంత ఆశ రెడ్డి, కనక ప్రతిభ-వెంకటేష్,సిడం సోనేరావు, పలువురు ఆదివాసీ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



**శెనార్తి మీడియా, జైనూర్ :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు, మత్తు వ్యసనాలపై అవగాహన జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ వాలీబాల్ టోర్నమెంట్ గత రెండు రోజులుగా జైనూర్ మండలం లో జరుగుతున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఇందులో మొదటి బహుమతి కోహినూర్ విజయం సాధించి రెండవ బహుమతిని శివనూర్ చేసుకున్నాయి. ముగ్గుల పోటీలో సైతం మూడు బహుమతులు మామిడిపల్లి నిర్వాహకులు ఇచ్చారు. మొదటి బహుమతిని చేతుల మీదుగా సీఐ రమేష్ ఎస్సై రవి కుమార్ అందించారు. ఈ కార్యక్రమం లో సిర్పూర్ యు, ఎస్సై రామకృష్ణ లింగాపూర్ గంగన్న పర్యవేక్షణలో జైనూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. మరియు గ్రామ ప్రజలు ఇతర గ్రామాల నుండి పాల్గొన్నారు.



# రియల్ విభేదాలే అనిల్ హత్యకు కారణం






## సొంత స్నేహితులే మట్టుబెట్టినట్లు నిర్ధారణ

**మెదక్, జూలై 21 :** మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత అనిల్ హత్య కేసును పోలీసులు చేధించారు. ఆస్తి,పాతకక్షల వల్లే అనిల్ ను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిగా గుర్తించారు. హత్యకు గురైన అనిల్ గతంలో రవీందర్ రెడ్డి అనుచరుడిగా ఉండేవాడు. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణంగా పోలీసులు చేర్చారు. మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు చెప్పిన వివరాల ప్రకారం.. జులై 14న రాత్రి కాంగ్రెస్ నేత అనిల్ ను మెదక్, సంగారెడ్డి రూట్లో కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాల్పులు జరిపి హత్య చేశారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణం చేర్చారు పోలీసులు. ఈ ముగ్గురికి అనిల్ అంటే ద్వేషం ఉంది. అనిల్ హైదరాబాద్ సహా పలుచోట్ల ల్యాండ్ సెటిల్ మెంట్లు చేశాడు. కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి అతని భార్య లక్ష్మి లకు అనిల్ అనుచరుడిగా ఉన్నారు. లక్ష్మి మరణం తర్వాత రవీందర్ రెడ్డికి, అనిల్ కు విభేదాలు వచ్చాయి. పెట్రోల్ బంకు విషయంలో ఇద్దరికి గొడవలు జరుగుతున్నాయి. రవీందర్ రెడ్డి కి సంబంధించిన 12 ఎకరాల భూమి విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఉంది. గ్రామంలోనూ తనపై అనిల్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నాడు. మరో ఇద్దరు నాగభూషణం, నాగరాజులకు కూడా అనిల్ తో గొడవలు ఉన్నాయి. అనిల్ తో పాటు- శేఖర్, నాగభూషణం అనే వ్యక్తి జులై14న గాంధీ భవన్ కి వెళ్లారు. హైదరాబాద్ లో ఓ సెటిల్ మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారు. హత్య జరిగే వరకు నిందితులు అనిల్ తోనే ఉన్నారు. ఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్ ని హత్య చేయాలని ప్లాన్ చేసుకున్నారు. వరిగుంతం వద్ద షాబుద్దీన్ అనే వ్యక్తి అనిల్ పై కాల్పులు జరిపి హత్య చేశారు. అనిల్ హత్యకు ప్రధాన కారణం పాత కక్షలు, విబేధాలు. ఒకప్పుడు అనిల్ స్నేహితులే శత్రువులయ్యారు. ఈ కేసులో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశాం. ఇద్దరు పరారీలో ఉన్నారు. వారిని త్వరలో పట్టుకుంటాం అని ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు.




## బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓగా శ్రీనివాసరావు

**శెనార్తి మీడియా, మంచిర్యాల :** బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓగా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న దేవయ్య తాండూరుకు బదిలీ కాగా, ఆయన స్థానంలో కాగజ్ నగర్ రూరల్ సీఐగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు నియమితులయ్యారు.

## పెద్దమ్మ ఆలయంలో చోరీ

**శెనార్తి మీడియా, లింగంపేట :** మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఈ విషయాన్ని ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆలయంలో ప్రతి సోమవారం పూజలు నిర్వహించే కుల సంఘానికి చెందిన వారు సోమవారం ఉదయం ఆలయానికి వచ్చి చోరీ జరిగిన విషయం గమనించి సంఘ పెద్దలకు సమాచారం అందించారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు .ఫిర్యాదు మేరకు క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించింది. ఆలయం నుంచి నగదు, మూడు పుస్తె మట్టలు అపహరణకు గురైనట్లు ఎస్సై తెలిపారు



# ఫొటోగ్రాఫర్ల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం..

- జిల్లా అధ్యక్షుడిగా అప్పాసు రాము ఎంపిక

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**



మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్ రామ్ చెరువు పోచమ్మ గుడి వద్ద జిల్లా ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. నామినేషన్ దాఖలులో ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించామని ఎలక్షన్ కమిటీ రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సంఘం ప్రధాన పదాధికారులను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా అప్పాసు రాము, ప్రధాన కార్యదర్శిగా పోతరవేని తిరుపతి, కోశాధికారిగా ముక్కెర శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి,జిల్లా సలహాదారులు,మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా స్పోర్ట్స్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

# బిక్షపతి గౌడ్ ను పరమర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మోటకొండూరు:** మండలంలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్సపొంది డాక్టర్ ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. ఆదివారం అతనిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. తదుపరి ట్రీట్మెంట్ కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మ గాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య పాల్గొన్నారు.

# కుల అహంకార హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం డిమాండ్




**శెనార్తి మీడియా, వాంకిడి :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట లోని అగ్రకులానికి చెందిన నైనాల రాజిరెడ్డి వారి కూతుర్ని ప్రేమించాడనే ద్వేషంతో మహర్ నేతకాని కులానికి చెందిన దళితుడు చల్లూరి మల్లేష్ ను హత్య చేయడం హేయమైన చర్య అని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వెల్గటూరు వెళ్లి వస్తుండగా కొత్త బ్రిడ్జి పై మాటు వేసిన నైనాల రాజిరెడ్డి, మల్లారెడ్డి, హరీష్ లు మల్లేశ్ను విచక్షణ రహితంగా చితకబాదిన అనంతరం అక్కడినుండి కోటిలింగాల వెళ్లే రోడ్డులో గల పాత వైన్స్ వెనకాలకు తీసుకువెళ్లి అతి కిరాతకంగా కత్తులతో పొడిచి పొడిచి చంపేయడం దారుణమని, వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించేల ఫాస్ట్ ట్రాక్ కోర్టుని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాంటి వారు సభ్య సమాజంలో జీవించే హక్కు లేదని, పరువు పేరుతో హత్య చేసిన దోషులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారము బెల్ దొరకకుండా సెక్షన్లు పెట్టి మరో సారి ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్నా చల్లూరి ల్లేష్ చనిపోవడంతో ఆ నిరుపేద కుటుంబం రోడ్డున పడ్డదని వెంటనే ఆ కుటుంభాన్ని ప్రభుత్వం అందుకోవాలని వారు కోరారు. కుల అహంకార హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

## ఇరు వర్గాలకు న్యాయం చేయాలి

తిర్యాణి మండలంలోని సుంగాపూర్ గ్రామంలో ఎంఆర్ పిఎస్, అంబేద్కర్ సంఘం నాయకుల మధ్య తలెత్తిన వివాదంలో ఇరు వర్గాలను అధికారులు శాంతింప చేసి సమ న్యాయం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందర ఎంఆర్పీఎస్ నాయకులు వారి జెండా పాతడం సరికాదని, ఎం ఆర్పి ఎస్ జెండా ఇతర క్యాక్రమాలు చేయటానికి అధికారులు మరో చోటు చూపించాలని వారు కోరారు. ఈ విషయంలో తిర్యాని మండల పోలీస్ అధికారులు ఏ ఒక వర్గానికి వత్తాసు పలకకుండా నిబ్బదతో వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే, సమాజ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్ రావు లహుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం నాయకులు, రమేష్ డోంగ్రే, విఠల్ చునార్కర్, వివేక్ సంగదీప్, అన్నారావు, రమేష్ జాడే, తిరుపతి, స్వాగత్, పోచాలు తదితరులు పాల్గొన్నారు.